

# అడల్ట్స్ ఓన్లీ!

## టుబి..., ఆర్నాటుబి...!

### -సూరిపండు

'అరవింద్ అండ్ కో' లో స్టెనోగా పనిచేస్తోంది అనూరాధ. ఆమె కుటుంబానికి ఆ ఉద్యోగమే ఆధారం. ఆమె తండ్రి గవర్నమెంటు ఉద్యోగే అయినా చెడు అలవాట్లకు బానిసై, అతని ఖర్చులకే సరిపోయేదికాదు వచ్చే జీతం. దాంతో ప్రక్కదారులకి అలవాటుపడ్డాడు. అలా అడ్డదారిలో పోతుండగానే పై అధికారుల కంటబడ్డాడు. అసలు ఏ దారీ లేకుండా పోయింది.

అయినా అలవాట్లు మానుకోలేక అందినచోటల్లా అప్పులుచేసి ఇటు సంసారాన్ని పోషించుకునే పరిస్థితిలేక ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో అప్పుడే చదువు పూర్తిచేసిన అనూరాధ మీద సంసారభారాన్ని మోపి తిరిగిరాని లోకాలే గమ్యంగా వెళ్లిపోయాడు.

తప్పనిసరిగా ఉద్యోగ ప్రయత్నాలు మొదలుపెట్టింది అనూరాధ. తన తండ్రి స్నేహితుడి ద్వారా ఓ చిన్నపాటి ఉద్యోగం సంపాదించింది. పాతికమంది మగవాళ్లు పనిచేసే ఆఫీసులో తనొక్కతే ఆడ ఉద్యోగి. ఆఫీసులో ఉన్నంతసేపూ ఎన్ని జతల కళ్లు తన శరీరాన్ని తడుముతున్నాయో, ఆ కళ్లల్లో కదలాడే కోర్కెల తాలూకు నగ్నత్వం! మొదట్లో కొత్తగానూ, జుగుప్సగానూ అన్పించినా రాన్రాను అలవాటయిపోయింది.

తండ్రి వున్నన్నాళ్లూ తన పెళ్లి గురించే తండ్రి చెవినిల్లు కట్టుకుని పోరింది తల్లి. ఆయన మాత్రం ఏం చేయగలడు? ఇల్లు గడవడమే కష్టమైపోయేది. ఇంక బోలెడంత కట్నం పోసి తనకి మొగుడ్ని కొనిపెట్టగల స్థోమత తన తండ్రికెక్కడిది? అలాగని పగటికలలు కంటూ కలల రాకుమారుడెవరో వస్తాడని పిచ్చి ఆశలేం పెట్టుకోలేదు తను. తమలాంటి కుటుంబాల్లో అందంగా, యవ్వనంతో మిసమిసలాడే ఓ అమ్మాయి వుందంటే ప్రతివాళ్లు 'ఓ రాయి విసిరి చూస్తేనో' అని అనుకోకుండా ఉండలేరేమో!

ఇంట్లో ఒక రకమైన ఇబ్బందులయితే బయట ఎదురయ్యేవి అలాంటి ఇబ్బందులు. ఒక్కోసారి 'ఇంత వయసొచ్చి ఇలా వుండేకంటే.. తన పెళ్లి కోసం ఏదోఒక దారి వెతుక్కుంటేనేం...' అని ఆలోచించకపోలేదు. అలా అన్పించినా లోపల్లోపల బెరుకుగానే ఉండేది.

ఎలాంటి మగవాడయినా కళ్లు తిప్పుకోలేని అందం తనది. తన పెదాలపై విరిసే ఒక చిరునవ్వు చాలు ఎదుటివారి గుండెల్ని కొల్లగొట్టడానికి. అందుకే నవ్వడం మరచిపోయింది తను. అక్కడికీ తనేమీ వెర్రెత్తించే అలంకరణేమీ చేసుకోదు. ఎవరినీ కవ్వించే ప్రయత్నాలు అసలే చేయదు. తన మానాన తన పని తాను చేసుకుపోతుంది. అయితే ఏం? భగవంతుడిచ్చిన సహజ సౌందర్యాన్ని తనెలా దాచుకోగలదు? అక్కడికీ ఆఫీసులో పనిచేసే మగవాళ్లను తన మౌనంతోను, తను చుట్టూ గిరిగీసుకున్నట్లుగా వుండే రిజర్వ్‌డునెస్‌తోనూ దూరంగానే వుంచుతుంది. అయినా ఏదోరకంగా తనతో పరిచయం పెంచుకోవాలని చూస్తుంటారు. అవసరమున్నా లేకున్నా మాటలు కలపాలని ప్రయత్నిస్తుంటారు. ఫలానా కాగితం కావాలనో, ఫలానా ఫైలు ఎక్కడ పెట్టారనో ఎవరో ఒకరు తన దగ్గరికి నిత్యం వస్తూనే వుంటారు.


ఆఫీసులో ప్రవేశించి ఆరు నెలలయింది.

ఆఫీసు టైం అయిపోవడంతో ఫైల్సు అన్నీ సర్ది సొరుగు తాళాలువేసి బయటకు వెళ్లడానికి లేచింది అనూరాధ. హేండ్‌బాగ్ భుజానికి తగిలించుకుంది. టిఫిన్ బాక్స్ తీసుకుని బయలుదేరబోతుండగా వచ్చాడు ప్రశాంత్ ఆమె దగ్గరికి.

''హలో! మీరు శాంతి థియేటర్ మీదుగానేగా వెళ్లేది?'' అంటూ.


'అవునన్నట్లు' తలూపింది అనూరాధ.

''నేనూ అటే వెళ్తున్నాను. పదండి'' అంటూ ముందుకు నడిచాడు ప్రశాంత్. తప్పనిసరిగా అతనితో కలసి బయటకు వచ్చింది. ప్రశాంత్ తన సెక్షన్ ఆఫీసర్. ప్రతిరోజూ అత



నితో ఆఫీసు వ్యవహారాల గురించి మాట్లాడవలసి ఉండడంతో ఇద్దరి మధ్యా కొంత పరిచయం పెరిగింది. మాటల మధ్యలో తన పర్సనల్ విషయాలు అడిగేవాడు. కర్టసీ కోసమైనా చెప్పక తప్పేదికాదు. తను పుటప్‌చేసిన ఫైల్స్ పరిశీలిస్తూనే మధ్యలో తలెత్తి తనకేసి చూసేవాడు.

''వెరీగుడ్. వర్క్ పికప్ బాగుంది. కీపిటప్'' అంటూ ప్రశంసించేవాడు. ఇంకా ఏమో చెప్పాలనుకునేవాడు కానీ ఎందుకో సంశయిస్తూ ఆగిపోయేవాడు. మాట్లాడుతున్నంతసేపూ ఏదో చిత్రమైన ఆకర్షణ అతని మాటల్లో తొణికిసలాడేది. అతని మనసులోని భావమేమిటో తనకి తెలియకపోలేదు. ఏదో ఒకరోజు ఆ భావాలను మాటల్లో మలచకపోడనే అనుకుంటోంది తను. బహుశా ఆ ప్రయత్నంలోనే ఈ రోజు ఇలా తనతో కలసి రావడం కాబోలు అనుకుంది అనూరాధ.




A కార్టూన్

ఇద్దరూ ప్రక్కప్రక్కనే నడుస్తున్నారు రోడ్డుమీద. అతను సందర్భంలేని మాటలేవో చెప్తూనే వున్నాడు. కాకతాళీయంగా తగిలినట్లుగా భుజం తాకుతూ నడుస్తున్నాడు. తను గమనించీ గమనించనట్లుగానే ఊరుకుంది అనూరాధ. అతని మాటలకు అసంకల్పితంగా 'ఊ' కొడుతున్నా ఆమె మనసులో రకరకాల ఆలోచనలు ముసురుకుంటున్నాయి.

తన జీవితం వడ్డించిన విస్తరికాదు. తనపై ఆధారపడి మరో ముగ్గురు జీవితాలు గడుపుతున్నారు. కాలేజీ చదువులు చదువుతున్న తమ్ముడు, తనకీ పెళ్లి వయసు వచ్చిందని గుర్తు చేస్తూ 'ఇంకో లంగా, ఓణీ కొనవే' అనే చెల్లెలు కాక తమ ముగ్గురికీ జన్మనిచ్చిన తల్లి. ఆర్థికంగా వారికి తనే ఆధారం. అలాగని ఎంతకాలం తన జీవితాన్ని ఇలా మోడులా గడపగలదు? మనసులో పొంగే కోరికల గుర్రాలకు ఎంత కాలం కళ్లెం వేయగలదు? తన గురించి పట్టించుకుని సంబంధాలు వెదికి పెళ్లి చేయ ప్రయత్నించే వాళ్లెవరూ తన వెనక లేరు. తన బ్రతుకునీ ఓ దారిలో పెట్టుకోవలసిన బాధ్యత తనమీదనే వుంది. అలాగని హలో అన్న ప్రతివాడిలోనూ తన బ్రతుకు నావను నడిపించే సరంగును వెతకడం అవివేకమే అవుతుంది. అనుభవాలకోసం అర్రులు సాచే వాళ్లెందరో. పెళ్లివరకూ వచ్చేవాళ్లెందరు? అన్నది తనకు తెలియనిదేం కాదుకదా! అయినా ప్రయత్నించనిదే ఎవరేమిటో తెలిసేది ఎలా?

ప్రశాంత్ తనని ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తుండగా ప్రశాంత్‌ని తనూ గమనించకపోలేదు. 'తనకి తగిన జోడి' అనుకోవడానికి అభ్యంతరం ఏమీ కనిపించడంలేదు. అతని చూపుల్లో కనిపించే ఆరాధన తన దృష్టిని దాటిపోలేదు. అనురాగ సంకేతాలు అందకపోలేదు. అయినా తన లిమిట్స్ దాటిపోలేదు. అతనినీ దాటనివ్వలేదు. అనుక్షణం మనసులో మెదిలే 'ఆ సంఘటన' తాలూకు జ్ఞాపకాల నీడలు హెచ్చరిస్తుండగా! కళ్లలో కళ్లు కలిపి చూసినా తను తలదించుకునేది. ఫైల్స్ చూపించే సమయంలో చేతివేళ్లు తాకించినా తన చేయి చప్పున వెనక్కి లాక్కునేది. అప్పుడతని కళ్లల్లో కనిపించే డిజప్పాయింట్‌మెంటన్ని తను ఎన్నోసార్లు చూసింది.

''మరీ పాతకాలం మనిషిలా వుంటారేమిటి అనూరాధ. జలపాతంలా ఉరకలు వేయవలసిన వయసులో గంభీరంగా సాగే నదిలా ఉండడం ఏం బాగాలేదు'' అని అన్నాడోసారి.

తానేమీ బదులివ్వలేదు. విని ఊరుకుంది.

తన అందాన్ని పొగుడుతూనో, అతని వ్యక్తిగత భావాల్ని జీవితాశయాన్ని ఏదో మిషతో అప్పుడప్పుడు చెప్తూనో వుండేవాడు. అయినా తనేమీ ప్రతిస్పందించేదికాదు.

''హలో! ఏమిటి...నా మానాన నేను మాట్లాడుతూనే వున్నాను. మీరేం వింటున్నట్లు లేదు'' ప్రశాంత్ అనడంతో ఉలికిపాటుగా ''ఊ'' అంది అనూరాధ.

''నా మాటలు మీరేమీ విన్నట్టులేదు. బైదివే... ఎలాగూ ఇంత దూరం కల్సి వచ్చాం. ఇక్కడే నా రూం వుంది. కాసేపు కూర్చుని వెళ్లురుగాని రండి'' అన్నాడు ప్రశాంత్.

మనసులో వెళ్లాలని అన్పించినా ''అబ్బే! ఇప్పుడెందుకులెండి. మరోసారి ఎప్పుడైనా'' అంటుండగానే

''భలేవారే! మరోసారి మళ్లీ వద్దురుగాని. ఇప్పటికి ఈసారి రండి'' నవ్వుతూ అన్నాడు ప్రశాంత్.

కాదనలేకపోయింది అనూరాధ.

★★★

ప్రశాంత్ రూం ఎంతో పొందికగా, అందంగా వుంది. రూం అంటే బ్రహ్మచారి గదిలా వుంటుందనుకుంది.

విశాలమైన హాలు, హాలునుంచి ఓ ప్రక్కగా బెడ్‌రూం. దాన్నానుకుని కిచెన్. ఆ ప్రక్కన డైనింగ్ హాలు. ఫామిలీ హౌస్‌లా వుంది. ఎక్కడివక్కడ పొందికగా అన్నీ సర్ది వున్నాయి. చూడగానే తనకెంతో బాగా నచ్చింది.

ప్రశాంత్ అందించిన కూల్‌డ్రింక్ అందుకుంటూ అడిగింది అనూరాధ ''ఒంటరిగా ఉన్నట్టున్నారే'' అని.

''తగిన జంట కోసం చూస్తున్నాను'' కొంటెగా ఆమె వైపు చూస్తూ- ''మనసుకి నచ్చిన మనిషి దొరకాలిగా'' అన్నాడు.

అతని చూపుల తాకిడికి, మాట్లాడిన తీరుకి ఒక్కసారిగా ఆమె హృదయంలో అలజడి చెలరేగింది. సోఫాలో కూర్చోలేకపోయింది. లేచి కిటికీ దగ్గరగా వెళ్లి బయటకు చూస్తూ నిలబడింది.

అతని మాటల మత్తుదనమో, లేక రూంలో స్ప్రే చేయబడిన సెంటెడ్ లిక్విడ్ తాలూకు సువాసనల గొప్పతనమో... మనసు ఏదో తెలియని లోకాల్లోకి ఎగిరిపోతోంది.

తన మెడకు అతి దగ్గరగా సోకుతున్న అతని వెచ్చని ఊపిరికి ఉలికిపాటుగా వెనుదిరిగింది అనూరాధ.

అతి దగ్గరగా... ఎగిసిపడే తన ఎద అతని హృదయాన్ని తాకుతుందేమో అన్పించేంత దగ్గరగా నిలబడి వున్నాడు అతను.

అతని కళ్లల్లో ఏవో కాంక్షల తాలూకు వివశత్వం. అదిరిపడుతున్న అతని గుండె చప్పుడు విన్పిస్తోంది ప్రస్ఫుటంగా.

''ఐ లవ్ యూ అనూ'' అంటూ ఆమె భుజాలపై చేతులు వేశాడు ప్రశాంత్.

విశాల గగనంలో ప్రతిధ్వనిస్తున్నట్టుగా అలలు అలలుగా మ్రోగుతున్నాయి ఆమె చెవుల్లో 'అయ్ లవ్ యూ అనూ' అన్న పదాలు. ఆమెలో సంతోష తరంగాలు తరంగాలై పరుగెడుతున్నాయి.

అతని హస్తస్పర్శ భుజాలపై వెచ్చగా కాలిపోతోంది. కోరికల శారికలు రెక్కలు విప్పబోతున్న క్షణం... ఉలికిపాటుగా వాస్తవంలోకి వచ్చింది ఆమె.

అంతే! తన భుజాలపై పడిన అతని చేతుల్ని అవతలికి నెట్టింది. అతనికి

## A జోక్స్

### సరసం

''నీకసలు బొత్తిగా సరసం తెలీదోయ్ పాపం మీ ఆవిడ నిన్ను అంతగా వాటేసుకుని ముద్దు పెట్టుకోబోతుంటే అలా వెనక్కి నెట్టేస్తావేం'' అన్నాడు సుధీర్.

''ఏం చేయను మరి? నువ్వు కిటికీలోంచి చూస్తున్నావుగా'' బిక్కమొహంతో అన్నాడు సురేష్.

**-చందూ వంశీ (నంద్యాల)**

★★★

### పెన్ను

''అయ్యగారి డ్రాయరులో పెన్నుంది, కాస్త అడిగి తీసుకురావే'' పనిమనిషిని పంపింది అమ్మగారు.

కాసేపయ్యాక- ''అయ్యగారి డ్రాయరులో పెన్నుంది గానీ సిరా లేదట అమ్మగారూ'' వస్తూ అంది పనిమనిషి.

**-విక్కీ (కరీంనగర్)**

దూరంగా జరిగింది.

ఆమె చర్యకి విలవిల్లాడిపోయింది అతని మనసు.

''ప్లీజ్ అనూ. నీ స్పర్శకు నన్ను దూరం చేయకు. నేను భరించలేను'' అంటూ ఆమెను ఒక్క ఉదుటున కౌగలించుకున్నాడు. ఆమె గుండె ఝల్లుమంది ఒక్కమారు. అతని కౌగిలి బిగింపులో వేలవేల ఓల్టుల విద్యుత్ ప్రవాహం! రక్తప్రసరణ... హోరెత్తే జలపాతంలా పొంగులెత్తింది. నరాలను మెలిపెట్టే హాయి...అణువణువునా పోటెత్తింది. కోరిక, పొంగే తమకం, వెచ్చని ఉచ్ఛ్వాస నిశ్వాసాల నేపధ్యంలోకి వశం తప్పుతున్న శరీరాలు...

ఆ సమయంలో చటుక్కున అతడ్ని వెనక్కి నెట్టి వేసింది అనూరాధ.

**అతని చూపుల తాకిడికి, మాట్లాడిన తీరుకి ఒక్కసారిగా ఆమె హృదయంలో అలజడి చెలరేగింది. సోఫాలో కూర్చోలేకపోయింది. లేచి కిటికీ దగ్గరగా వెళ్లి బయటకు చూస్తూ నిలబడింది. అతని మాటల మత్తుదనమో, లేక రూంలో స్ప్రే చేయబడిన సెంటెడ్ లిక్విడ్ తాలూకు సువాసనల గొప్పతనమో... మనసు ఏదో తెలియని లోకాల్లోకి ఎగిరిపోతోంది.**

ఒక్కసారిగా స్వర్గం నుండి నరకానికి విసిరివేసినవాడిలా చూశాడు ప్రశాంత్ ఆమెవంక. వెంటనే అతని వంక సీరియస్‌గా చూసింది అనూరాధ.

''మీరు రమ్మన్న వెంటనే రూంకి వచ్చాను కదాని అలుసుగా తీసుకోవడం బాగాలేదు. మీరు నిజంగా ప్రేమించడమే జరిగితే ముందుగా చేసుకోవలసింది పెళ్లి. పెళ్లికి ముందు ఇలా గడపాలనుకోవడం నాకు ఇష్టం వుండదు. అయాం సారీ'' అని గబగబా బయటకు వచ్చేసింది అనూరాధ.

ఆ మర్నాడు...

ఆఫీసుకి వెళ్లేసరికి తన టేబుల్‌మీద ఓ పేపరు పెట్టి వుంది. ఏమిటా అని గబగబా తీసి చూసింది. అందులో–

''సారీ అనూ... నిజంగానే నిన్ను పెళ్లి చేసుకోవాలనుకున్నాను. నిన్ను చూసిన రోజునే అనుకున్నాను నువ్వే నా జీవితానికి అధినాయికవని. కానీ నా అంచనా తప్పని తెల్సుకున్నాను. నా భార్య నవ నాగరిక నారీమణిలా వుండాలనుకుంటాను నేను. కానీ ఇలా అమ్మమ్మలనాటి కబుర్లు చెప్తావనుకోలేదు. పెళ్లికి ముందు కల్సినంత మాత్రాన పవిత్రత మంట కల్సి పోతుందనుకునే ఛాందసురాలిని భార్యగా నా జీవితంలో ఆహ్వానించలేను. గుడ్ బై.

–ప్రశాంత్''

## ప్రేమ సంకేతాలు పంపడంఎలా?

ప్రేమికులది అదో మధుర ఊహాలోకం. తమలో తాము ఎప్పటికప్పుడు ఒకరికొకరు చాలా దగ్గరైపోతున్నట్లు తెగ సంబరపడిపోతుంటారు. తీరా ఎదురైనప్పుడు ఏం మాట్లాడాలో తెలియక నోట మాట రాక తడబడిపోతారు. తెలియని భయం ఆవహించి ఒళ్లంతా చెమటపట్టి తడిసిపోతారు. అలా వుంటే వారి ప్రేమ ఒక్కడుగు కూడా ముందుకు వేయరు. నిజానికి ప్రేమికులు



తమ ప్రేమ సంకేతాల ద్వారానే పరస్పరం దగ్గరవుతారు. అయితే అసలు ప్రేమ సంకేతాలంటే ఏమిటో ఎందరికి తెలుసు? లవ్ లెటర్ అందించడమే ప్రేమ సంకేతమని చాలామందిలో గూడు కట్టుకున్న అభిప్రాయం.

అనుభవజ్ఞులైనవారు చెప్పే ప్రేమ సంకేతాలు అనేకం. మాట్లాడుకోకుండా గుంభనగా పక్కపక్కనే నడుస్తున్నా అకస్మాత్తుగా దగ్గరకు జరగడం, నడక తడబడినట్లు పార్ట్‌నర్‌ని తాకడం, ఒళ్లు జలదరించినట్లు ఫీలవడం, సారీ చెప్పడం, కళ్లలోకి సూటిగా చూడ్డం, ఆ వెంటనే తలొంచుకోవడం...

సంకేతాలు అనేకం. మాట్లాడుకోకుండా గుంభనగా పక్కపక్కనే నడుస్తున్నా అకస్మాత్తుగా దగ్గరకు జరగడం, నడక తడబడినట్లు పార్ట్‌నర్‌ని తాకడం, ఒళ్లు జలదరించినట్లు ఫీలవడం, సారీ చెప్పడం, కళ్లలోకి సూటిగా చూడ్డం, ఆ వెంటనే తలొంచుకోవడం...

ఇలాంటివి పాజిటివ్ సంకేతాలు. అయితే నెగటివ్ సంకేతాలు కూడా ఉన్నాయి. అంటే పైకి మాత్రం ఇవి నెగటివ్‌గా కనిపిస్తాయి. కానీ వాటిని వ్యతిరేక దిశలో పార్ట్‌నర్స్ అర్థం చేసుకోవాలన్నమాట.

కోపం నటించడం, దురుసుగా, లెక్కలేనట్టు మాట్లాడ్డం, సీరియస్‌గా చూడ్డం, ఎవరికో చెప్పినట్లు బర్త్‌డేకి ఆహ్వానించడం, లేదా బర్త్‌డే పార్టీకి పిలిచినా రాలేదేం అని ఫ్రెండ్స్‌ని కోప్పడటం, పార్ట్‌నర్‌ని చూడగానే ఠక్కున మాట్లాడ్డం ఆపేసి విసవిసా నడిచి అక్కడ్నుంచి తప్పుకోవడం ఇత్యాది సంకేతాలు నెగటివివి అని అనుకోవచ్చు.

ఏదైనా పిక్నిక్‌కు వెళ్లాలనుకోండి–మీ పార్ట్‌నర్ రాదు. అయితే మీ ఫ్రెండ్ వినేట్టు 'చాలా బోర్‌గా వుంది' అనడం, నేనూ వస్తాననుకోలేదు. అందరూ వస్తారు కదా అని వచ్చానని సంజాయిషీ ఇచ్చినట్టు చెప్పడం, మర్నాడు పార్ట్‌నర్ ఎదురైనప్పుడు చాలా హేపీగా ఫీలవడం, సిగ్గుపడుతున్నట్లు చూడడం, ఫ్రెండ్స్‌తో పార్ట్‌నర్ వినేట్టు ఎక్సైటింగ్‌గా మాట్లాడ్డం, గుడ్ లక్, థాంక్యూ అని సందర్భానుసారంగా అనడం మంచి ప్రేమ సంకేతాలని గ్రహించాలి.

ఏదైనా సందర్భం వచ్చినప్పుడు ప్రత్యేకమైన గ్రీటింగ్ కార్డు అందజేయడం, ప్రెజెంటేషన్‌గా ప్రేమగీతాల ఆడియో కేసెట్లు ఇవ్వడం, ఏదైనా వస్తువు దొరికినప్పుడు 'ఇది మీదేనా?' అని మృదువుగా అడగడం, అవునంటే అది ఇచ్చేటప్పుడు లైట్‌గా స్పృశించడం, కొత్తగా పరిచయం అయినట్టు వివరాలు అడగడం ఇత్యాది వన్నీ ప్రేమికులను మరింత దగ్గరగా చేసే ప్రేమ సంకేతాలని తెలుసుకుంటే ఇక ఇద్దరూ లవ్ స్పాట్ వెతుక్కోవడమే తరువాయి అనుకోండి. ప్రొసీడ్ కేర్‌ఫుల్లీ. గుడ్ లక్!

**–రంజన**

ఉత్తరం చదివిన అనూరాధ స్థాణువులా ఉండిపోయింది.

★★★

అనూరాధ చెప్పిన కథ విని నిట్టూర్చింది ఆమె స్నేహితురాలు వసంత.

''పిచ్చిదానా! ఎంత పని చేశావే. వచ్చిన అవకాశాన్ని చేజేతులా పాడుచేసుకున్నావు. ఆ ఒక్కసారికీ ఊరుకుంటే రాజాలాంటి మొగుడ్ని కొంగున కట్టేసుకునేదానివి కదే'' బాధగా అంది వసంత.

''పిచ్చి వసంతా! ఆ ఒక్కసారికి ఊరుకుంటే 'ఇంతకుముందు ఎన్ని చేతులు మారావో! నిన్ను నేను పెళ్లి చేసుకోలేను' అనేవాడు ప్రశాంత్. ఇలాంటి విషయాల్లో మగాడ్ని నమ్మకూడదు. నాకేం బాధలేదు. ప్రశాంత్‌లాంటి మోసగాడికి లొంగనందుకు సంతోషిస్తున్నాను. నా పెళ్లి అయినప్పుడే అవుతుంది'' అంటున్న ఆమె మొహంలో చెప్పరాని ఏదో ఆత్మవిశ్వాసం తొణికిసలాడింది. ★